teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 190 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 6 జనవరి 2026 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## క్రికెట్ మైదానంలో భారత్- బంగ్లా పోరు

ఐపీఎల్ 2026 ప్రసారాలపై బంగ్లాదేశ్ ప్రభుత్వం నిషేధం

బీసీసీఐ నిర్ణయానికి కౌంటర్‌గా బంగ్లాదేశ్ ఆంక్షలు

భారత్ నుండి మ్యాచ్‌లను మార్చాలని బంగ్లా విజ్ఞప్తి




## బ్యాలెట్ బాక్సులకే సర్కార్ మొగ్గు..?

### పట్టణ పోరుకు నగారా మోగే వేళ.. సర్కార్ ఆలోచన

- అధికారులకు సిద్ధం కావాలని సంకేతాలు
- తుది జాబితా విడుదలకు సన్నాహాలు
- ఫిబ్రవరిలో షెడ్యూల్ వచ్చే ఛాన్స్

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలను బ్యాలెట్ పేపర్ తోనే నిర్వహించాలని, అందుకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచనాప్రాయంగా ఆదేశాలు అందినట్లు సమాచారం. అయితే, 2014లో ఈవీఎంలతో, 2020లో కరోనా కారణంగా బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించిన విషయం తెలిసిందే.

వివరాలు 2లో




2



## ఢిల్లీ గాలిలో ప్రాణాంతక సూపర్ బగ్

- యాంటీ బయాటిక్స్‌కూ లొంగని బ్యాక్టీరియా
- డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాల కంటే 16 రెట్లు ముప్పు
- రద్దీ ప్రాంతాలే కేంద్రంగా విస్తరణ
- గుర్తించిన జేఎన్‌యూ శాస్త్రవేత్తలు

న్యూ ఢిల్లీ, జనవరి 05 (తీన్మార్ న్యూస్): ఢిల్లీలో వాతావరణ కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. తాజాగా ఢిల్లీ గాలిలో ప్రమాదకర బ్యాక్టీరియాను జేఎన్‌యూ సైంటిస్టులు గుర్తించారు. యాంటీ బయాటిక్స్‌కు సైతం లొంగని సూపర్ బగ్ అని నిర్ధారించారు. ఢిల్లీలోని మురికివాడలు, రద్దీ ప్రాంతాల్లో బాక్టీరియా జీవం పోసుకుంటున్నట్లు గుర్తించారు. డబ్ల్యూహెచ్ఓ పరిమితి కంటే 16 రెట్లు అధిక

మిగతా 2 లో




2

## మేడారం మహా జాతర ముహూర్తం ఖరారు

సీఎం ఆధ్వర్యంలో ఈ నెల 19న అమ్మవార్ల గద్దెల ప్రారంభం

జనవరి 28 నుంచి వనదేవతల పండగ ప్రారంభం

జనవరి 30న భక్తుల భారీ దర్శనాలు.. 31న అమ్మవార్ల వన ప్రవేశం



## మావోయిస్టులకు డీజీపీ పిలుపు

పోరాటాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవండి

17 మంది తెలంగాణ మావోయిస్టులకు ఆఫర్

లొంగిపోతే పునరావాసంతో పాటు రివార్డులు

హైదరాబాద్, జనవరి 05 (తీన్మార్ న్యూస్): దండకారణ్యంలో మిగిలిపోయిన 17 మంది తెలంగాణ మావోయిస్టులకు డీజీపీ శివధర్ రెడ్డి మరో కీలక పిలుపునిచ్చారు. పునరావాసం కల్పించడంతో పాటు, వారి మీదున్న రివార్డులు అందజేస్తామని

మిగతా 5 లో

## మండలిలో కవిత కన్నీటి పర్యంతం

- ప్రశ్నిస్తే కక్ష కట్టారు
- పార్టీలో నాకు మద్దతు లభించలేదు
- ఎమ్మెల్సీ పదవికి రాజీనామా
- బీఆర్ఎస్ అధిష్టానంపై సంచలన ఆరోపణలు



హైదరాబాద్, జనవరి 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కంటతడి పెట్టుకున్నారు. సోమవారం శాసనమండలిలో మాట్లాడిన ఆమె అన్ని ఆలోచించాకే తన రాజీనామా

మిగతా 6 లో



## తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు వద్దు

పోలవరం పిటిషన్‌పై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

గోదావరి నీళ్ల వినియోగంపై బాబు స్పష్టత

తెలంగాణ బ్యూరో, జనవరి 05 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాలు విడిపోయినా ఐక్యతగా ఉండాలని, విద్వేషాలు వద్దని సీఎం చంద్రబాబు అన్నారు. పోలవరం- నల్లమల సాగర్ ప్రాజెక్టు పై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో

మిగతా 5 లో

## మున్సిపల్ ఓటర్ల జాబితాలో అక్రమాలు

నకిలీ ఓటర్లను తొలగించాలని కలెక్టర్‌కు గండ్ర వినతి

క్షేత్రస్థాయిలో విచారణకు డిమాండ్



భూపాలపల్లి, జనవరి 05 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి మున్సిపాలిటీలో ఇటీవల విడుదల చేసిన ఓటర్ల ముసాయిదా జాబితాలో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయని, అందులోని నకిలీ ఓటర్లను వెంటనే తొలగించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం

మిగతా 6 లో




## తెలంగాణలో జనసేన సంచలన నిర్ణయం

పాత కమిటీలు రద్దు


పవన్ కల్యాణ్ ఆదేశాలతో అడ్ హాక్ కమిటీల నియామకం

.. వివరాలు 6లో

## సుప్రీంకోర్టులో హరీశ్ రావుకు భారీ ఊరట

రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత

ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల్లో ఆధారాలు లేవన్న సుప్రీంకోర్టు



06

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దు

సవరణ బిల్లుకు శాసనమండలి ఏకగ్రీవ ఆమోదం

మంత్రి సీతక్క ప్రవేశపెట్టిన బిల్లుకు సర్వసమ్మతి

ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించిన ఎమ్మెల్సీలు

హైదరాబాద్, జనవరి 05 (తీన్మార్ న్యూస్): పంచాయతీరాజ్ చట్టంలోని 21వ సెక్షన్‌కు సవరణ చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును శాసనమండలి

మిగతా 6 లో



## చైనా మాంజాపై పోలీసుల ఉక్కుపాదం

- మృత్యుపాశంగా మారుతున్న సింథటిక్ మాంజా
- సీపీ సజ్జనార్ సీరియస్ వార్నింగ్
- పక్షులు, వాహనదారుల రక్షణే లక్ష్యంగా ఆంక్షలు



06

# ఇది ఆసుపత్రా లేక రోగాలను పంచే కేంద్రమా..!




## వైద్యం కోసం వెళ్తే వ్యాధులు కానుక..?

- ములుగు జిల్లా ఆసుపత్రి ల్యాబ్‌లో రక్తపు నరకం
- అపరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్ జిల్లా ఆసుపత్రి
- రక్తపు మరకల నడుమే రోగుల నిరీక్షణ
- పట్టించుకోని ఆసుపత్రి యంత్రాంగం
- జిల్లా కలెక్టర్ చర్యలు తక్షణం.. తప్పనిసరి



ములుగు, జనవరి 05 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రి అంటే పేదవాడికి ప్రాణవాయు-ువు కావాలి. కానీ ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి మాత్రం రోగుల పాలిట శాపంగా మారుతోంది. నమ్మకంతో చికిత్స కోసం వస్తున్న సామాన్యులకు ప్రాణాపాయ స్థితి ఎదురవుతోంది. ముఖ్యంగా ఇక్కడి ల్యాబొరేటరీ (ల్యాబ్) నిర్వహణ చూస్తుంటే.. ఇది ఆసుపత్రా లేక రోగాలను పంచే కేంద్రమా..? అన్న అనుమానం కలుగుతోంది.

### అడుగు తీసి అడుగు వేయలేనంత దారుణం

ల్యాబ్ లోపల అడుగుపెడితే చాలు అపరిశుభ్రత తాండవిస్తోంది. రోగుల ప్రాణాలతో సిబ్బంది ఆటలాడుకుంటున్నారు.

### రక్తపు మరకల కుప్పలు:

రోగుల నుంచి సేకరించిన బ్లడ్ శాంపిల్స్‌ను నిర్లక్ష్యంగా నేలకేసి కొట్టినట్లుగా పడేస్తున్నారు. నేలపై ఎక్కడ చూసినా రక్తపు మరకలే.

ఇన్ఫెక్షన్ల భయం: వాడేసిన బ్లడ్ కాటన్ (దూది పింజలు) ముక్కలను చెత్తబుట్టలో వేయకుండా గది మూలల్లో.. బయట నడిచే చోట్లలో కుప్పలుగా పడేశారు. ఆ పక్కనే పిల్లలు ఆడుకుంటున్నా, రోగులు తిరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేదు.

### నిర్లక్ష్యపు నిలయం:

యూరిన్ శాంపిల్స్‌ను సరైన పద్ధతిలో భద్రపరచకుండా టేబుళ్లపైనే వదిలేయడం వల్ల ఒకరి వ్యాధి మరొకరికి సోకే ప్రమాదం పొంచి ఉంది.

### స్లిప్పుల కోసం వేచి చూడాల్సిందేనా..?

పరీక్షల కోసం వచ్చే రోగులకు కష్టాలు వర్ణనాతీతం. రక్తం లేదా ఇతర పరీక్షల కోసం స్లిప్పులు తీసుకోవాలంటే గంటల తరబడి నిరీక్షంచాల్సిందే. ఉదయాన్నే ఖాళీ కడుపుతో వచ్చే రోగులు, వృద్ధులు ఈ లైన్లలో నిలబడలేక అస్వస్థతకు లోనవుతున్నారు. కొన్నిసార్లు ఒక స్లిప్పు కోసం రోజంతా గడిచిపోతుండటం ఇక్కడి దారుణ పరిస్థితికి అద్దం పడుతోంది.

### టెక్నీషియన్ల దౌర్జన్యం.. ప్రశ్నిస్తే తిట్ల పురాణం

సమస్యల గురించి ఏవైనా అడిగితే సమాధానం చెప్పాల్సిన ల్యాబ్ టెక్నీషియన్లు రోగులపై విరుచుకుపడుతున్నారు. కనికరం లేకుండా దురుసుగా ప్రవర్తిస్తూ, నిరుపేద రోగులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. బాధ్యతాయుతమైన ఉద్యోగంలో ఉండి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### పెద్ద సారు.. నిద్రలేవండి.. కలెక్టర్ చర్యలు తప్పనిసరి

ఆసుపత్రిలో ఇంత ఘోరం జరుగుతున్నా, వార్తా పత్రికల్లో కథనాలు వస్తున్నా ఃపెద్దసుపత్రి పెద్ద సార్ఃకు మాత్రం చీమ కుట్టినట్లయినా లేకపోవడం గమనార్హం. జిల్లా యంత్రాంగం, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని ఈ నరక కూపాన్ని ప్రక్షళన చేయాలని ములుగు ప్రజలు వేడుకుంటున్నారు. ల్యాబ్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుని, పరిశుభ్రమైన వాతావరణంలో వైద్యం అందేలా చూడాలని కోరుతున్నారు.







## నేలపై రక్తపు చుక్కలు

**వాటి మధ్యే చిన్నారుల ఆటలు**

**నిరుపేద రోగుల ప్రాణాలతో చెలగాటం**

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాల్సిన ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, ప్రస్తుతం అంటువ్యాధుల పుట్టలా మారుతోంది. ‘వైద్యం కోసం వెళ్తే.. కొత్త రోగాలను అంటగడుతున్నారు’ అంటూ రోగులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో, ముఖ్యంగా ల్యాబ్ పరిసరాల్లో నెలకొన్న అపరిశుభ్రత చూస్తుంటే ఒళ్లు గగుర్పొడుస్తోంది.









### మీరు చూస్తున్న ఈ చిత్రాలు సాక్షత్తూ ములుగు ఏరియా ఆసుపత్రిలోని దృశ్యాలు

**రక్తపు చుక్కల నడుమ రోగులు**

- ల్యాబ్ లోపల, బయట నేలపై రక్తపు చుక్కలు ఇష్టారాజ్యంగా పడి ఉన్నాయి. ఓపీ, ఐపీ రోగులు ఆ రక్తపు మరకల పైనే నడుస్తూ వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.
- రక్తం తుడిచిన దూది పింజలను శాస్త్రీయంగా పారవేయకుండా నేలపై పడేశారు. ఆసుపత్రికి వచ్చే చిన్నారులు తెలియక ఆ రక్తపు దూది పింజలతో ఆడుకుంటున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇది ఎంత ప్రమాదకరమో ఆసుపత్రి యంత్రాంగానికి తెలియదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**ల్యాబ్ నిండా నరకం.. గంటల తరబడి నిరీక్షణ**

- ల్యాబ్ లోపల బ్లడ్ శాంపిల్స్‌ను, యూరిన్ బాటిల్స్‌ను టేబుళ్లపై ఇబ్బడిముబ్బడిగా పడేశారు. వాడేసిన సిరంజీలు, బాక్సులు నేలపై కుప్పలుగా ఉన్నాయి.

---

# బ్యాలెట్ బాక్సులకే సర్కార్ మొగ్గు..?




తెలంగాణ బ్యూరో, జనవరి 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలను బ్యాలెట్ పేపర్ తోనే నిర్వహించాలని, అందుకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచనాప్రాయంగా ఆదేశాలు అందినట్లు సమాచారం. అయితే, 2014లో ఈవీఎంలతో, 2020లో కరోనా కారణంగా బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సారి కూడా ఈవీఎంలతో నిర్వహించే అవకాశం ఉన్నప్పటికీ, బ్యాలెట్ వైపే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. ఈవీఎంలపై కొంతమంది రాజకీయ నాయకులు, ప్రజల్లో ఉన్న అపనమ్మకం ఒక కారణమైతే, బ్యాలెట్‌తో ఎన్నికలు నిర్వహించడం సులభం, పారదర్శకత ఎక్కువగా ఉంటుందనే అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చినట్లు తెలుస్తోంది. అయితే, అధికారికంగా రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి ఈ అంశంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

**హోరాహోరీ పోరు తప్పదా**

కాగా, మరోవైపు తుది ఓటర్ల జాబితా జనవరి 10న ప్రచురణకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జనవరి 1న ముసాయిదా ఓటర్ల జాబితా కూడా విడుదలైంది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఈ నెల చివర్లో లేదా ఫిబ్రవరి మొదటి వారంలో షెడ్యూల్ విడుదల కానుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లలో ప్రత్యేకాధికారి పాలన కొనసాగుతోంది. ఇక, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్న నేపథ్యంలో, మున్సిపల్ ఎన్నికల్లో తమదే విజయమని ఆత్మవిశ్వాసంతో కదనరంగంలోకి దిగుతోంది. బీఆర్ఎస్, బీజేపీ వంటి ప్రతిపక్షలు ఇప్పటికే పట్టణ ప్రాంతాల్లో కాస్త బలం పుంజుకున్న తరుణంలో ఈ ఎన్నికలు హోరాహోరీగా జరిగే అవకాశం ఉందని రాజకీయ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఢిల్లీ గాలిలో ప్రాణాంతక సూపర్ బగ్

మొదటి పేజీ తరువాయి

ప్రమాదకరం అని అందరూ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. న్యూమోనియా, బ్లడ్ ఇన్‌ఫెక్షన్లకు కారణం అవుతుందని సూచించారు. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం ఢిల్లీలో గాలి నాణ్యత సూచిక ప్రమాదకరస్థాయిలో నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం ఉదయం రాజధాని నగరంలో ఓవరాల్ ఏక్యూఐ లెవెల్స్ 384గా నమోదైంది. నగరంలోని పలు ఎయిర్ మానిటరింగ్ కేంద్రాల్లో గాలి నాణ్యత సూచిక 400 మార్క్‌ను దాటి తీవ్రమైన కేటగిరీలో నమోదైంది. పలు ప్రాంతాలు అత్యంత ప్రభావిత ప్రాంతాలుగా అధికారులు ప్రకటించారు.



# మేడారం మహా జాతర ముహూర్తం ఖరారు




తెలంగాణ బ్యూరో, జనవరి 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజల కొంగుబంగారం మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర-2026 కు ముహూర్తం ఖరారైంది. ఇందులో భాగంగా జనవరి 19న అమ్మవారి గద్దెలు, ప్రాంగణ పునరుద్ధరణ ప్రారంభోత్సవం అట్టహాసంగా జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొననున్నారు. జనవరి 28న మహా జాతర ప్రారంభమై జనవరి 31న అంటే నాలుగు రోజుల పాటు కొనసాగనుంది. 28న సారలమ్మ దేవత గద్దెకు ఆగమనం, 29న సమ్మక్క దేవత గద్దెకు ఆగమన కార్యక్రమాలు జరగనున్నాయి. ఇక 30న భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకోనున్నారు. 31న సాయంత్రం 4 గంటల సమయంలో తిరిగి అమ్మవార్లు వన ప్రవేశం చేయనున్నారు. ఇప్పటికే ములుగు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మహా జాతరకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# ఇండ్ల నిర్మాణ పనులలో వేగం వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 05 (తీన్మార్ న్యూస్): పేదలకు సొంత గృహం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులలో వేగం వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మున్సిపల్, ఎంపిడిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మెత్తం 3,943 ఇండ్లకు మంజూరు కాగా, ఇప్పటివరకు 3,178 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని తెలిపారు. మంజూరు అయినా ప్రారంభం కానివి 765, బిలో బేస్ మెంట్ దశలో 695, బేస్ మెంట్ దశలో 1,196 రూఫ్ దశలో 498, పూర్తి దశలో 762 ఉన్నాయని, మొత్తం 27 ఇండ్లు పూర్తి అయినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలో మొత్తం 3,107 ఇండ్లు మంజూరు కాగా, 2,533 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని, ఈ నియోజకవర్గంలో ఇప్పటివరకు 26 ఇండ్లు పూర్తయ్యాయని తెలిపారు. మంథని నియోజకవర్గం పరిధిలో మొత్తం 836 ఇండ్లు మంజూరు కాగా, 645 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని, ఈ నియోజకవర్గంలో ఒక ఇల్లు పూర్తయ్యిందని మిగిలిన వాటిని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇండ్ల నిర్మాణంలో ఆలస్యం లేకుండా ప్రతి దశను క్రమబద్ధంగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. మిగిలిన ఇండ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి గృహ నిర్మాణశాఖ పిడిఎఫ్ మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, డీఈ శ్రీకాంత్, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 05 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. సోమవారం ఐడీఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 47 దరఖాస్తులు స్వీకరించి, వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రస్తుతం శాఖలు వారిగా 350 ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటన్నింటినీ వచ్చే వారంలోపే పరిష్కరించాలని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి వస్తున్నారని, అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. చాలా శాఖల్లో పెండింగ్ అధికంగా ఉందని, దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి ప్రజావాణికి వస్తున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అధికారులు బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటి కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కడిగిన ఆణిముత్యం హరీష్‌రావు

**రేవంత్ రెడ్డి తప్పుడు కేసులు పెడితే దేవుడు న్యాయం చేశాడు**

**జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు**



చిన్నకోడూర్, జనవరి 05 (తీన్మార్ న్యూస్): అబద్ధపు కేసులతో మాజీ మంత్రి హరీష్ రావుని జైల్లో పెట్టాలని చూసిన రేవంత్ రెడ్డి నీకు దేవుడు చెంపపెట్టు సమాధానం ఇచ్చాడని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ పోరాట సమయంలో తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడి తెలంగాణ ప్రజలను పోరాట యోధులను ఏకే 47 తో బెదిరిస్తూ దాడులకు దిగిన రేవంత్ రెడ్డి నువ్వు చేసేది సరైనది కాదని మాజీ మంత్రి హరీష్ రావు అన్నందుకు కక్ష పెంచుకొని బూటకపు హామీలు అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చి కక్ష సాధింపు కోసం అధికారాన్ని అడ్డుపెట్టుకొని హరీష్ రావు పైన తప్పుడు కేసులు పెట్టి జైల్లో వేయాలనుకొని అధికారులను పురుమయిస్తే మాజీ మంత్రి హరీష్ రావు కోర్టును ఆశ్రయిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్నది కుట్రపూరితమైన కేసులని అర్థం చేసుకొని సుప్రీంకోర్టు రేవంత్ రెడ్డి పెట్టిన కేసు కొట్టి వేస్తూ తీర్పునివ్వడం రేవంత్ రెడ్డికి గుణపాఠం అని ఇకనైనా ప్రజల కోసం పనిచేస్తే బాగుంటుందని లేనిపోని మాటలతో తిట్ల పురాణంతో పాలన కొనసాగిస్తా అంటే తెలంగాణ ప్రజలుగా హరీష్ అన్న సైనికులుగా రేవంత్ రెడ్డి ఉపేక్షంచమని హెచ్చరించారు.

## జాతీయ స్థాయి కరాటే విజేతలకు బహుమతులు



పరకాల, జనవరి 05 (తీన్మార్ న్యూస్): క్రియేటివ్ కరాటే డో క్లబ్ 34వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక మయూరి గార్డెన్లో రాజీవ్ గాంధీ మెమోరియల్ జాతీయస్థాయి ఓపెన్ కరాటే చాంపియన్షిప్ ఆదివారం అర్ధరాత్రి వరకు జరిగాయి. ఈ పోటీలకు ఎనిమిది రాష్ట్రాల నుండి 500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలను క్లబ్ అధ్యక్షులు సోదా రామకృష్ణ, ప్రముఖ వైద్యులు అభిరామ్ బాశెట్టి,పరకాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ చేతుల మీదుగా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో గ్రాండ్ ఛాంపియన్లుగా సీనియర్స్ కొటా విభాగంలో ఎండి రియాజ్ పాషా, కుమితే విభాగంలో ఆర్ భరత్ యాదవ్ లు ఛాంపియన్స్ గా నిలిచి కప్పుతోపాటు నగదు బహుమతి గెలుచుకున్నారు. జూనియర్స్ బాలుర విభాగం గ్రాండ్ ఛాంపియన్స్ గా జమీల్, సాయి చరణ్, షణ్ముఖ, సహస్ర, మాన్యశ్రీ, వర్ధన్, శుక్ల లకు కటా కుమితే లో ఛాంపియన్లుగా నిలిచారు. కటా కుమితే విభాగాల లో సాయి తేజ, తేజ, సాయి చరణ్, ప్రియాంష్, దీపక్, శివాన్స్, ప్రిన్స్, స్టాన్లీ, ప్రత్యూష రాజ్, విశ్వక్, శ్రీ వేదన్, అగ్నిత్, శ్రీరామ్, అభినవ్ చంద్ర, అర్మాన్, అస్లాం, సామ్ సన్. బాలికల కుమితే కటా విభాగంలో మాన్యశ్రీ, అస్మిక ఆహారా, శ్రేష్ట, అన్విక సేన, హిమ వర్షిని, సంజన, సాన్విక, అక్షర, ఇవానా జోష్ లు బంగారు వెండి పథకాలు సాధించారని టోర్నమెంట్ నిర్వాహకులు మాడ విశ్వ శ్రీ, స్నిగ్ధీష్ లు తెలిపారు, టోర్నమెంట్ డైరెక్టర్ గా మాడ సంపత్, చీఫ్ జడ్జ్ గా పాపయ్య వ్యవహరించారు. ఈ టోర్నమెంట్ లో ముఖ్య అతిథులుగా హాజరైన టోర్నమెంట్ ప్రెసిడెంట్ సోదా రామకృష్ణ, ప్రముఖ వైద్యులు అభిరామ్ భాషెట్టి, పరకాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ల చేతుల మీదుగా విజేతలు బహుమతులు తీసుకున్నారు. టోర్నమెంట్ అబ్జర్వర్ గా కనకరాజు, రెఫరీస్ గా కే సమ్మయ్య, చందు, జాహిద్, బోట్ల స్వామి, గడ్డం రాజు,శ్రీరాములు, డాక్టర్ సీతారామ నాయక్, మరియమ్మ, ఉష, రాము తో పాటు మరో 20 మంది మాస్టర్స్ వ్యవహరించారు. ఈ పోటీలు ఆదివారం అర్ధరాత్రి వరకు జరిగాయని నిర్వాహకులు తెలిపారు.

## సీఎం క్రీడా పోటీలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 05 (తీన్మార్ న్యూస్): సీఎం క్రీడా పోటీలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాల్లో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం క్రీడా కప్ పోటీలు నిర్వహణపై ఎంపీడీఓలు, ఎంఈఓలు, పిజికల్ డైరెక్టర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం క్రీడా పోటీలు గ్రామ స్థాయిలో ఈ నెల 17వ తేదీ 22వ తేదీ వరకు, మండల స్థాయిలో ఈ నెల 28 నుండి 31వ తేది వరకు, నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుండి 7 వరకు, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10వ తేదీ నుండి 14వ తేది వరకు, రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 19 నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో జరిగే ఈ సీఎం కప్ క్రీడా పోటీలలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో బాల బాలికలకు, పురుషులు స్త్రీలకు ఖో ఖో, కబడ్డీ వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలలో అధిక సంఖ్యలో క్రీడా కారులు పాల్గొనేలా గ్రామస్థాయి వరకు ప్రజలకు సమాచారం చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈనెల 8, 9 తేదీలలో అన్ని మండలాల్లో టార్చ్ రిలే కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని ఎంపీడీవోలను, ఎంఈఓలను, పిడీలను ఆదేశించారు. క్రీడా పోటీలలో విద్యార్థులు పాల్గొనేలా మండల విద్యా శాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా నమోదైన వారు మాత్రమే క్రీడా పోటీల్లో పాల్గొనడానికి అర్హులని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు www.satg.telangana.gov.in లో ఆన్లైన్ లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ విజయలక్ష్మి, యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి రఘు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, యువజన సర్వీసులు శాఖ సిబ్బంది శివ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యకై విద్యార్థులు ఉద్యమాలు నిర్వహిచాలి




హనుమకొండ, జనవరి 05 (తీన్మార్ న్యూస్): ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర 23వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈరోజు ఏకశిలా పార్క్ నుండి కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్ వరకు విద్యార్థుల భారీ ప్రదర్శ నిర్వహించి అనంతరం బహిరంగ సభ పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య వక్తలుగా పి.డి.ఎస్.యూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు పి.ప్రసాద్, సాధినేని వెంకటేశ్వరరావు, ప్రగతిశీల మహిళ సంఘం జాతీయ నాయకులు వి.సంధ్య లు మాట్లాడుతూ పీ.డీ.ఎస్.యూ అర్థం శతాబ్దం పైగా తెలుగు రాష్ట్రాలల్లో విద్యార్థుల గొంతుగా సమరశీల పోరాటాలను నిర్వస్తూ విద్యార్థుల హక్కుల కోసం పనిచేస్తుంది అన్నారు. జార్జిరెడ్డి ప్రేరణతో ఆవిర్భవించిన పీ.డీ.ఎస్.యు ఐదు దశాబ్దాల కాలంగా దేశంలో శాస్త్రీయమైన, సమానమైన విద్య విధానం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ మహోజ్వలమైన చరిత్రను నిర్మించిందన్నారు. నేడు దేశంలో ప్రజాస్వామ్యం తీవ్రమైన సంక్షభ దశలో ఉన్నదనీ, బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం రోజురోజుకు తీవ్రమైపోతున్నదని అదే విధంగా దేశ పౌరుల భవిష్యత్తు కూడా చాలా ఆందోళనకరంగా మారిపోతుందనీ అన్నారు. మానవ సంబంధాలన్నీ కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి విఘాతం కలిగించే విధానాలకు పాలక ప్రభుత్వాలు పాల్పడుతున్నాయని అన్నారు. సమానమైన,నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఆరోపించారు. నిత్యం స్వదేశీ జపం చేసే భాజపా విద్యను వ్యాపార సరుకుగా మారుస్తూ విదేశీ, ప్రైవేటు యూనివర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. విద్యార్థులందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందించడం ద్వారానే సమాజం పురోగతి చెందుతుందని అందుకు అనుగుణంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లలో విద్యకు అధిక నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యా పరిరక్షణ కోసం పీ.డీ.ఎస్.యు సంస్థ మరింత తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించవలసిన ప్రాసంగికత ఉన్నదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. పి.డి.ఎస్.యు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, పి.డి.ఎస్.యూ జె.ఎన్.యు నాయకులు సౌరవ్, పంజాబ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ధీరద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే.భాస్కర్, ఎం.వినోద్, ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భువనగిరి మధు,జన్నారాపు రాజేశ్వర్, డి.శ్రీకాంత్, మంద నవీన్, సంతోష్ రాష్ట్ర సహాయ కార్యదర్శిలు ఆర్.గౌతమ్ కుమార్, జి.మస్తాన్, జగజెంపుల తిరుపతి, డి.ప్రణయ్ కుమార్, కే.శ్రీనివాస్, మామిడాల ప్రవీణ్, కోశాధికార్శి. రానా ప్రతాప్, ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్వ అధ్యక్షులు రాచర్ల బాలరాజు అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్ రాష్ట్ర నాయకులు మాదారపు నాగరాజు, తీగల శ్యామ్, ఎస్కై.ఆసిఫ్, కే.ఝాన్సీ, దీపాలక్ష్మి, గడ్డం గౌతం, రెడ్డి చరణ్,గణేష్, శ్రీనివాస్, పుల్లూరి సింహాద్రి, పోలే పవన్ తదితరులు పాల్గొన్నారు.



# వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ జిల్లా, జనవరి 05 (తీన్మార్ న్యూస్): కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను త్వరితంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లోని శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీ వీరభద్ర స్వామి, భద్రకాళి అమ్మవార్లను జిల్లా కలెక్టర్, అధికారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఈ సమావేశంలో దేవాదాయ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, మిషన్ భగీరథ, జిల్లా పంచాయతీ, విద్యుత్, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరగనున్న కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల( జాతర) ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు వివిధ శాఖలతో పాటు అదనంగా కావాల్సిన ఏర్పాట్లను చేస్తామన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివార్లను భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శించుకునేందుకు ఏర్పాట్లు ఉండాలన్నారు. పటిష్ట బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ బాగుండాలన్నారు. రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, జంగిల్ క్లియరెన్స్ చేయాలన్నారు. రాత్రి సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా సరిపోను విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం తాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో భక్తులకు వైద్య సేవలు అందించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. చుట్టుపక్కల ఉన్న స్థలాలను గుర్తించి పార్కింగ్ ఏర్పాటు చేసేందుకు దేవాదాయ, రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అన్నారు. వివిధ శాఖల ఏర్పాట్లను తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సునీత మాట్లాడుతూ కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయానికి రంగులు వేయించామని, భక్తులు స్వామివార్లను దర్శించుకునేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతర నేపథ్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ సిద్ధమల్ల రమ, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి రమాకాంత్, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈఈ ఆత్మారామ్, ఆర్టీసీ డిఎం అర్పిత, ఎస్సై రాజు, ఆర్ అండ్ బి డీఈ గోపికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**




జనవరి 05, సోమవారం మహబూబాబాద్ జిల్లా, జనవరి 05 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ)_.అనిల్ కుమార్, అన్ని విభాగాల అధికారులతో కలిసి కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సోమవారం మొత్తం ( 72 ) దరఖాస్తులు వచ్చాయని అందులో అందులో రెవిన్యూ శాఖ 35, మున్సిపాలిటీ 13, పంచాయతీ రాజ్ శాఖ 05, జిల్లా అభివృద్ధి సంస్థ 05, గృహ నిర్మాణ శాఖ 03, గిరిజన సంక్షమ శాఖ 02 చొప్పున వివిధ శాఖలకు దరఖాస్తులు వచ్చాయి. మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన పర్వతపోజు సుమలత తాను క్రాఫ్ట్ కోర్సు పూర్తి చేసి ఖాళీగా ఉంటున్నానని తనకు కంబాలపల్లి పాటశాలలో ఖాళీగా ఉన్న క్రాఫ్ట్ టీచర్ ఉద్యోగం ఇప్పించాలని కోరారు. మహబూబాబాద్ పట్టణంలోని జగ్జీవన్ రాం నగర్ కాలనీ కి చెందిన అనంతుల కళ్యాణి మొదటి జాబితాలో తన పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినదని అట్టి మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇల్లు ను ఇప్పించాలని కోరారు. సీరోలు మండలం కాంపెల్లి గ్రామానికి చెందిన బానోత్ ప్రవీణ్ తనకు గత సంవత్సరం గిఫ్ట్ డీడ్ క్రింద భూమి రిజిస్ట్రేషన్ అయిందని అట్టి భూమి యొక్క పాసు పుస్తకాలని ఇప్పించాలని కోరారు. గూడూరు మండలం నాయకపల్లి గ్రామానికి చెందిన కోడి స్రావంతి తనకు వికలాంగుల సర్టిఫికేట్ వచ్చి 3 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇంతవరకు వికలాంగుల పెన్షన్ పొందట్లేదని అట్టి వికలాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహ మూర్తి, జిల్లా ఉద్యానవన అధికారి జి. మరియన్నా, డిపిఓ హరిప్రసాద్, ఎస్సీ,బిసి, ఎస్టీ, మైనార్టీ అధికారులు శ్రీనివాస్, దేశీ రామ్ నాయక్, పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ, సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ కృష్ణవేణి, సిపిఓ శ్రీనివాస్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హన్మనాయక్, వెల్ఫేర్ అధికారిని సబిత, సివిల్ సప్లై అధికారి రమేష్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రజిత, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాజేష్, అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులను త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో ఉండొద్దు**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ జిల్లా, జనవరి 05 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులను సత్వర చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తుల పరిష్కార స్వభావాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. రిమార్కులు లేకుండా దరఖాస్తులను క్లోజ్ చేయరాదన్నారు. అర్జీలు అధికశాతం పెండింగ్‌లో ఉన్న తహశీల్దార్లు, గ్రేటర్‌వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు శాఖలు పరిష్కానికి సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు తనిఖీ సందర్భంగా అధికారులు ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించాలన్నారు. అదేవిధంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో అతి తక్కువ శాతంగా ఉందని మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టిసారించి బిఎల్‌ఓలు, ఆర్పీలు డోర్‌టు డోర్ వెళ్లి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంను వేగవంతంకు చర్యలు చేపట్టానలన్నారు. నలబై సంవత్సరముల పైబడిన, నలభై సంవత్సరముల లోపు వయస్సు కలిగిన వారి కుటుంబ సభ్యుల వివరాలతో 2002 ఓటర్ల జాబితా 2025 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 153 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ కన్నం నారాయణ, రాథోడ్ రమేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టళ్లను ప్రత్యేక అధికారులు తనిఖీ చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ జిల్లా ,జనవరి 05 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ వసతి గృహాలను ప్రత్యేకాధికారులు నెలలో రెండు సార్లు తప్పని సరిగా తనిఖీ చేయాలని, టీచర్లు లేకుండా విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వినాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మండల ప్రత్యేకాధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమం అనంతరం మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వసతి గృహాల్లో ఫిర్యాదుల పెట్టె (కంప్లైంట్ బాక్స్) తప్పనిసరిగా ఉండాలని దానికి సంబంధించిన తాళం ప్రత్యేక అధికారి వద్ద మాత్రమే ఉండాలన్నారు. వసతి గృహాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థుల ఆరోగ్య సమస్యలను పర్యవేక్షంచాలన్నారు. వసతి గృహాల్లో ప్రధానంగా విద్యా, ఆరోగ్యం, శానిటేషన్ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా పరిశీలించాలన్నారు. వసతి గృహాల తనిఖీ సందర్భంలో మండల ప్రత్యేక అధికారులు విద్యార్థులతో కలిసి బోజనం చేయాలన్నారు. వారి సమస్యలను విని అక్కడికక్కడే పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అధికారుల సమన్వయంతో జాతర విజయవంతం చేయాలి

**జాతర నిర్వహణలో జోనల్ అధికారుల పాత్ర కీలకం**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ఎస్.ఎస్.తాడ్వాయి, జనవరి 05 (తీన్మార్ న్యూస్): మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర అధికారుల సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని, జాతర నిర్వహణలో జోనల్ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సోమవారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలం మేడారం హరిత హోటల్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి జోనల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మేడారం జాతర విజయవంతం చేయడంలో జోనల్ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని, జోనల్ అధికారులు సెక్టర్ అధికారులతో కలిసి తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్ చేయాలని సూచించారు. జోనల్ అధికారులకు, సెక్టార్ అధికారులకు, వివిధ శాఖల అధికారులకు మూడు రోజులపాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మూడు షిఫ్టులవారీగా అధికారులు విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా ప్రతి జోనల్ లో త్రాగునీరు, విద్యుత్ సరఫరా , పారిశుద్ధ్య పనులు నిరంతరం జరిగేలా చూసుకోవాలని, భక్తులకు మెరుగైన సేవలు అందించడానికి అధికారులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, డి.ఎస్.పి రవీందర్, జోనల్ అధికారులు, సెక్టార్ అధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో స్కూల్ బస్సుల తనిఖీలు






మహబూబాబాద్ జిల్లా, జనవరి 05 (తీన్మార్ న్యూస్): రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని సోమవారం పట్టణంలో స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. వాహన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ ఆల్కహాల్ బ్రీత్ అనాలిసిస్ పరీక్ష నిర్వహించారు. వాహన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ ఎం వి ఐ సాయిచరణ్, వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ ఈ తనిఖీలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇచ్చిన మాట కోసం ఎదురుచూపు

**రెండేళ్లుగా పక్కా భవనాల కోసం ఎదురుచూస్తున్న గుడిసె వసూలు**

**గండ్ర సత్యనారాయణ మాట నెరవేరేనా**

**మారపెల్లి క్రాంతికుమార్ బిఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు**



శాయంపేట, జనవరి 05 (తీన్మార్ న్యూస్): శాయంపేట మండల కేంద్రంలో బహుజన సంక్షమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బహుజన సంక్షమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మారపెల్లి క్రాంతికుమార్ మాట్లాడుతూ శాయంపేట మండలం పెద్దకోడెపాక శివారులోని 633 సర్వే నెంబలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలకు గుడిసెలు వేసి రెండు సంవత్సరాలు గడిచిపోయింది, శాసనసభ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఆనాడు గుడిసేవాసుల దగ్గరకి వచ్చి నన్ను గెలిపిస్తే ఈ ప్రాంతంలో ఉన్న ప్రకృతిని నాశనం చేస్తున్న మరియు విద్యార్థులకు నష్టం కలిగించే విధంగా ఉన్న క్వారీలను తక్షణమే మూసివేస్తానని, అదేవిధంగా ఇల్లు లేని నిరుపేదలకు సర్వేనెంబర్ 633 పెద్దకోడపాక గ్రామ శివారులో వేసుకున్నటువంటి గుడిసెలకు శాశ్వత పట్టాలు కల్పించి, పక్కా గృహాలు నిర్మించి ఇస్తానని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ గుడిసె వాసులకు ఇప్పటివరకు ఎటువంటి న్యాయం జరగకపోవడం వారికి కనీస వసతులు కల్పించకుండా పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెండో విడత ఇందిరమ్మ ఇల్లు ఎంపికలో భాగంగా ఇక్కడ ఉన్నటువంటి నిరుపేదల్ని గుర్తించి ఈ సర్వే నెంబర్ ని గుర్తించి శాశ్వత పట్టాలు కల్పించి అందరికీ ఇక్కడ గృహాలు నిర్మించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా ఇల్లు లేని నిరుపేదలు ఇక్కడే జీవనం కొనసాగిస్తూ కనీస వసతులు లేకుండా బిక్కుబిక్కుమంటు నివాసం ఉంటున్నారు, కాబట్టి తక్షణమే ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం మాట నిలుపుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో బహుజన సంక్షమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మోగ్గం సుమన్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారపల్లి విజయ్ కుమార్ శాయంపేట మండల అధ్యక్షులు మారపెల్లి సుధాకర్. అల్లే కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన

**పరీక్ష కేంద్రాలను ముందస్తుగా పరిశీలించాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ జిల్లా, జనవరి 05 (తీన్మార్ న్యూస్): నీట్ పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నీట్ పరీక్షలు- 2026 నిర్వాహణ పై సమన్వయ సమావేశం డిసిపి రాజమహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ పరీక్షల ఏర్పాట్లపై విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ పరీక్షకై జిల్లాలో( 2 సెంటర్లు) ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్ ను కేటాయించగా అందులో మొత్తం సుమారు 650 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. మే -2026 సంవత్సరంలో నీట్ పరీక్షలు ఉంటాయన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి సమస్యలు, ఆటంకాలు రాకుండా పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించి, సజావుగా పరీక్షలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ముందస్తుగా పరీక్ష కేంద్రాలను పర్యవేక్షంచాలని విద్యాశాఖ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్_. శ్రీనివాస్, విద్యాశాఖ అధికారులు సత్యమూర్తి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు అండగా నేనుంటా

**కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా**

**మంకిడి బుచ్చయ్య నీ పరామర్శించిన యువనేత సూర్య**



మంగపేట, జనవరి 05 (తీన్మార్ న్యూస్): సోమవారం రోజున మంగపేట మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంతపురి లక్ష్మన్ అమ్మ నారాయ-ణమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధ పడుతూ స్వర్గస్థులు అవ్వగా ఈరోజు వారి నివాసం వద్దకు వెళ్లి ఆమె దశదిన కర్మలకు హాజరై ఆమె చిత్ర పఠనికి కుంజా సూర్య పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. అదేవిధంగా మండలం లోని వాగుద్దుగూడెం (చీపురు దుబ్బా ) గ్రామానికి చెందిన సీనియర్ ఉపాధ్యాయులు మంకిడి బుచ్చయ్య గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధ పడుతుండగా వారి ఇంటికెళ్ళి అయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పలు సూచనలు చేసి వారికి దైర్యం చెప్పి అండగా ఉంటా అని భరోసానిచ్చారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెల్లం శ్రీను అనారోగ్యంతో స్వర్గస్థులు అవ్వగా ఈరోజు వారి దశదిన కర్మలకు హాజరై వారి చిత్ర పటానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి ధనసరీ అనసూయ సీతక్క కుమారుడు యువనేత రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నరు.

# మావోయిస్టులకు డీజీపీ పిలుపు

మొదటి పేజీ తరువాయి

హామీ ఇచ్చారు. ప్రస్తుతం అడవుల్లో ఉండి పోరాటం చేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయని అనవసరంగా ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కాగా, పీఎల్‌జీఏ బెటాలియన్‌లో 400 మందికి పైగా మావోయిస్టులు ఉండేవారని ఇప్పుడు వారి సంఖ్య 66కు చేరిందన్నారు డీజీపీ. ఈ సంఖ్యను బట్టిచూస్తే పీఎల్‌జీ పూర్తిగా క్షణించినట్లు అర్థమవుతోందన్నారు. రాజిరెడ్డి లొంగుబాటుతో ఇంకా ఒకరు మాత్రమే తెలంగాణ రాష్ట్ర కమిటీ వారు మావోల్లో మిగిలారని వివరించారు. సీఎం పిలుపుతో మావోయిస్టులు లొంగిపోతున్నారని డీజీపీ తెలిపారు. డివిజన్ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా సభ్యులకు రూ.4 లక్షలు, మిగతా సభ్యులకు రూ.1 లక్ష రివార్డు అందజేస్తామని భరోసా ఇచ్చారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు వద్దు



మొదటి పేజీ తరువాయి

ఆయన స్పందించారు. తెలుగు ప్రజలంతా అభివృద్ధిలో కలిసి నడవాలని సూచించారు. రాష్ట్రం కలిసి ఉన్నప్పుడు చాలా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత కాళేశ్వరం కడితే అందుకు తాము అభ్యంతరం చెప్పలేదన్నారు. గోదావరి నీళ్లను తెలంగాణ వాడుకుంటుందని తామెప్పుడు అభ్యంతరం చెప్పలేదని చెప్పారు. గోదావరిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయని, కాబట్టే అభ్యంతరం చెప్పలేదని తెలిపారు. గోదావరి-పెన్నా, గంగా-కావేరి నదుల అనుసంధానం జరిగితే మంచి జరుగుతుందని చంద్రబాబు పేర్కొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకై దిక్సూచి

**అధికారులు సమన్వయముగా పని చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ జిల్లా, జనవరి 05 (తీన్మార్ న్యూస్): దిక్సూచి కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించినట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జనగామ జిల్లా విద్యార్థుల ఆరోగ్య సమగ్రాభివృద్ధి దిశగా జరుగుతున్న దిక్సూచి కార్యక్రమం అమలుపై జిల్లాస్థాయి కన్వర్జెన్స్ సమావేశ హాల్ లో సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆరోగ్య అవగాహన, అనారోగ్య సమస్యల ముందస్తు గుర్తింపు, చికిత్స, ఫాలోఅప్ సేవలను ఒకే వేదికపై సమన్వయంతో అందించడమే దిక్సూచి కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని తెలిపారు. విద్య, ఆరోగ్య, సంక్షమ శాఖల మధ్య సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. డిక్సూచి కార్యక్రమం ద్వారా విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం, పోషణ స్థితి, జీవనశైలి మార్పులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నరన్నారు. ఇతర ఆరోగ్య విభాగాల సేవలను విద్యాసంస్థలతో అనుసంధానం చేసి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. దిక్సూచి కార్యక్రమం ద్వారా మొత్తం 15,193 విద్యార్థులకు గాను 14478 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డ్స్ ఇచ్చారని ఇందులో 1210 మందికి జనగామ ప్రభుత్వ ఆసుపత్రి కి రెఫెర్ చేయడం జరిగిందన్నారు. ఈ నెల 12 వ తేదీ లోగ మిగిలిన విద్యార్థులందరికి హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని ప్రతిరోజు విద్యా సంస్థలలో విధిగా ఉదయం సాయంత్రం 15 నిముషాలు అనేమియా పీరియడ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), డా_. మల్లికార్జున రావు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, సంబంధిత జిల్లా సంక్షమ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్యాధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలలు/కళాశాలల ప్రిన్సిపాళ్లు, ప్రీఉమెట్రిక్ హాస్టళ్ల వార్డెన్లు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ధరఖాస్తుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణిలో స్వీకరించిన ఆర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**

**మొత్తం 69 ఆర్జీల స్వీకరణ**

**అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్**



జనగామ జిల్లా జనవరి 05 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు ప్రజావాణిలో పలు సమస్యలపై అందచేసిన ఆర్జీలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్ (స్థానిక సంస్థలు), బెన్ షాలేం (రెవెన్యూ) లు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అలాగే స్వీకరించిన దరఖాస్తుల పై ఎండార్స్మెంట్ చేసి, సంబంధిత అధికారులకు అందజేశారు. స్వీకరించిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పరిష్కరించాలని, గ్రీవెన్స్ లో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి, అవరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి, త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పెండింగ్ లో ఉన్న అర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించి, సంబంధిత వెబ్సైట్ లో అప్లోడ్ చేయాలని ఆయన తెలిపారు, ఈనాటి ప్రజావాణిలో మొత్తం 69 ఆర్జీలు వచ్చాయి. జనగామ నివాసి ఎం, స్వప్న తన భర్త అనారోగ్యంతో మృతి చెందాడని నాకు ఎలాంటి ఆధారం లేదని ఉండడానికి నివాసం కూడా లేదని కావున నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని ఆమె కోరారు. అంబేద్కర్ నగర్ జనగామ నివాసి బి పుష్ప తన భర్త 25 సంవత్సరాల క్రితం మరణించారని నాకు ఇద్దరు కుమారులు ఉన్నారని నాకు సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నానని ఉండ ఇక స్థలము లో ఇల్లు నిర్మించుకొనుటకు ఆర్థిక స్తోమత లేదని ,కావున సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకొనుటకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని ఆమె దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి, ప్రత్తి పంట అవశేషాలను తగుల పెట్టకుండా దున్నడం వల్లే లాభాలు

వరంగల్ జిల్లా, జనవరి 05 (తీన్మార్ న్యూస్): పత్తి మరియు వరి పంటల వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా భూసారాన్ని పెంచవచ్చు మరియు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చు. పంట వ్యర్థాలను కాల్చకుండ భూమిలో కలియబెట్టడం ద్వారా రైతుకు, నేలకు చాలా మేలు జరుగును.

- పద్ధతి: పత్తి లేదా వరి కోత తర్వాత మిగిలిన వరి కొయ్య కాళ్ళు మరియు ప్రత్తి మొళ్ళు వ్యర్థాలను చిన్న ముక్కలుగా శ్రేడ్డర్ ద్వారా కత్తిరించి లేదా రోటవేటర్ లేదా మల్చర్ వంటి యంత్రాలతో భూమిలో కలియబెట్టాలి.
- వ్యర్థాలను త్వరగా కుళ్ళబెట్టడానికి, భూమిలో కలియబెట్టే ముందు సింగిల్ సూపర్ఫాస్ఫేట్ ఎకరాకు 50 కిలోల చొప్పున వాడడం ద్వారా లేదా బయోడీకంపోజరు ఉపయోగించడం ద్వారా త్వరగా వ్యర్థాలను కుల్లిశీప చేయవచ్చును.
- కలుపు మొక్కలు పెరుగుదలను కూడా తగ్గిస్తది



## ప్రయోజనాలు:

- మొక్కలకు కావలసిన ప్రధాన పోషకాలు మరియు సూక్ష్మ పోషకాలతోపాటు సేంద్రియ కర్బనము లభించును.
- రసాయన ఎరువుల వినియోగం పెరిగి, సాగు ఖర్చును తగ్గించుకోవచ్చును
- నేల ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది మరియు తేమను సంరక్షిస్తుంది.
- కలుపు మొక్కల పెరుగుదలను తగ్గిస్తుంది.
- భూమి కోతకు గురికాకుండా (soil erosion) కాపాడుతుంది.
- రసాయన ఎరువులను తగు మోతాదులో తగ్గించి వాడడము వలన సాగు ఖర్చు తగ్గును.
- పంట వ్యర్థాలను విలువైన వనరుగా మారుస్తుంది.
- కాలుష్యాన్ని నివారిస్తుంది.
- భూసారం మరియు సూక్ష్మజీవుల కార్యకలాపాలు పెరుగుతాయి.
- భూమి నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది, తద్వారా నీటిపారుదల అవసరం తగ్గుతుంది.
- చీడపీడల ఉద్ధృతి కూడా తగ్గుతుంది.ముఖ్యంగా ప్రత్తిలోగులాబీరంగు పురుగు ఉధృతి తగ్గుతుంది.
- కావున ఎట్టి పరిస్థితుల్లోనూ పంట వ్యర్థాలను కాల్చవద్దు.
- పంట వ్యర్థాలను కాల్చడం వల్ల పర్యావరణానికి మరియు భూమికి తీవ్రమైన నష్టాలు జరుగుతాయి:
- భూమిలో ఉండే మేలు చేసే సూక్ష్మజీవులు మరియు వానపాములు చనిపోతాయి.
- గాలి కాలుష్యం పెరుగుతుంది, ఇది ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.
- భూమి యొక్క సహజ సారం తగ్గిపోతుంది.
- పంట వ్యర్థాలను కాల్చకుండా,భూమిలో కలియదున్నడం పాటించడం ద్వారా రైతులు లాభపడటమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడి అధిక దిగుబడి పొందవచ్చును.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్ జిల్లా, జనవరి 05 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డీఎంహెచ్వో సాంబశివరావు, డిడబ్ల్యు ఓ రాజమణి, వరంగల్ ఆర్డిఓ ఏవోహౌఫణికుమార్ లుహౌహౌజర్రై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో కలెక్టర్‌కు అందజేశారు. ఈరోజు స్వీకరించిన మొత్తం దరఖాస్తులు 151 కాగా అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 59 దరఖాస్తులు జి డబ్ల్యూ ఎం సి కి 20, డి ఆర్ డి ఓ, డిపిఓ లకు 11 చొప్పున దరఖాస్తు రాగా వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులుహౌ50హౌవచ్చాయని, వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖకు ఎండార్స్ చేస్తూ ఎందుకు పరిష్కారం అవలేదు అనే అంశంపై సంబంధిత శాఖ అధికారులతో నేరుగా దరఖాస్తు దారిని సమక్షంలో మాట్లాడించి సమస్యనుహౌ త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను ఓర్పుగా విన్న జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించి పరిష్కరించలేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరించబడవు అనే అంశాన్ని దరఖాస్తుదారునికి తెలియచేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ముఖ్యంగా భూ సమస్యలు, పింఛన్లు, గృహాలు, ఉపాధి, సంక్షమ పథకాలపై వచ్చిన వినతులను పరిశీలించి అర్హతమేరకు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండి పరిష్కారం కాని సమస్యను, నేటి ప్రజావాణిలో కేవలం పది నిమిషాల వ్యవధిలో పరిష్కరించినందుకు దరకాస్తు దారుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సమస్యపై తక్షణ స్పందనతో పాటు, బాధితుడి పరిస్థితిని అర్థం చేసుకొని, మానవీయ దృక్పథంతో నిర్ణయం తీసుకున్న కలెక్టర్ కార్యదక్షత, ప్రజల పట్ల ఉన్న బాధ్యతాభావం ప్రశంసనీయం. ప్రజావాణి వంటి ప్రజాసంబంధ కార్యక్రమానికి నిజమైన అర్థాన్ని కల్పిస్తూ, ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్య ఏదైనా ప్రశాంతంగా పరిష్కారం అవుతుందని దరఖాసుదారులకు భరోసా ఇచ్చారు. ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల సమస్యలకు పరిష్కారం దిశగా ఒక ముఖ్య వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం కప్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 05 (తీన్మార్ న్యూస్): సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణపై క్లస్టర్ ఇన్చార్జిలు, ఎంఈఓ లు, డీఈవో, డిపిఓ సంబంధిత శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించడమే సీఎం కప్ క్రీడా పోటీల ప్రధాన లక్ష్యమని తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలు ఐదు దశలుగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామ పంచాయతీ స్థాయి పోటీలు ఈ నెల 17 నుండి 22 వరకు, మండల స్థాయి పోటీలు ఈ నెల 28 నుండి 31 వరకు, నియోజకవర్గ స్థాయి పోటీలు ఫిబ్రవరి 3 నుండి 7 వరకు, జిల్లా స్థాయి పోటీలు ఫిబ్రవరి 10 నుండి 14 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నాలుగు దశల పోటీల్లో గెలుపొందిన విజేతలు రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనే అర్హత పొందుతారని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఫిబ్రవరి 19 నుండి 26 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు వివరించారు. గ్రామస్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణ కోసం జిల్లాను 77 క్లస్టర్లుగా విభజించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామీణ స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ఖో–ఖో క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పోటీలు సక్రమంగా నిర్వహించేందుకు ఎంఈఓలు, సీఆర్పీలు, పంచాయతీ సెక్రటరీలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసుకుని క్రీడలను విజయవంతం చేయాలని సూచించారు. నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్, ఖో–ఖో, కబడ్డీ క్రీడలతో పాటు ఫుట్‌బాల్ పోటీలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా స్థాయిలో వివిధ రకాలైన మొత్తం 21 క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో సీఎం కప్ క్రీడా పోటీలపై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని, క్రీడల్లో పాల్గొనదలచిన వారు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేలా అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్రీడాకారులు తమ వివరాలను అధికారిక వెబ్‌సైట్ (satg.telangana.gov.in/cmcup) లేదా 'జవీ జబజూ' మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి ప్రభుత్వం సర్టిఫికేట్లు అందజేస్తుందని అన్నారు. పోటీల నిర్వహణకు అవసరమైన మైదానాలను సిద్ధం చేయాలని, ప్రతి గ్రామంలో కనీసం రెండు మైదానాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక మైదానాన్ని బాలుర పోటీలకు, మరో మైదానాన్ని బాలికల పోటీలకు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయికి, మండల స్థాయి నుంచి గెలుపొందిన వారు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి, అనంతరం రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు. సీఎం కప్ క్రీడా పోటీల్లో విద్యార్థులు, యువకులతో పాటు అన్ని వయసుల క్రీడాకారులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని క్రీడాప్రియులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.

# మున్సిపల్ ఓటర్ల జాబితాలో అక్రమాలు





**మొదటి పేజీ తరువాయి**

జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ౹ప్రజావాణి౹ (గ్రీవెన్స్ సెల్) కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.

**అక్రమ ఓటర్లపై ఫిర్యాదు**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విడుదల చేసిన జాబితాలో నకిలీ ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నట్లు గండ్ర వెంకటరమణారెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు ఉద్దేశపూర్వకంగా నకిలీ ఓటర్లను చేర్పించారని ఆయన ఆరోపించారు.

**క్షేత్రస్థాయిలో విచారణకు డిమాండ్**

నకిలీ ఓటర్ల వల్ల ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతింటుందని, అర్హులైన స్థానిక ఓటర్లకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి వార్డులో క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, అక్రమ ఓట్లను తొలగించిన తర్వాతే తుది జాబితాను ప్రకటించాలని కోరారు. పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో జనసేన సంచలన నిర్ణయం

తెలంగాణ బ్యూరో, జనవరి 05 (తీన్మార్ న్యూస్): జనసేన పార్టీ అధిష్టానం సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో జనసేన కమిటీలను రద్దు చేస్తూ వాటి స్థానంలో అడ్ హాక్ కమిటీలను నియమించింది. జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు జనసేన పార్టీ ఎక్స్ అధికారిక ప్రకటన చేసింది. తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు పవన్ కల్యాణ్ సూచనల మేరకు కమిటీల్లో మార్పులు చేయాలని నిర్ణయించినట్లు తెలిపింది.

**ఐదుగురు సభ్యులతో లిస్ట్ రెడీ చేయనున్న అడ్ హాక్ కమిటీలు**

జీహెచ్ఎంసీ, వీరమహిళ, యువజన, విద్యార్థి విభాగ కమిటీలను రద్దుచేసి, వాటి స్థానంలో కొందరు సభ్యులతో తాత్కాలికంగా అడ్ హాక్ కమిటీలను నియమిస్తున్నట్లు వెల్లడించింది. అడ్ హాక్ కమిటీలు 30 రోజులపాటు పనిచేస్తాయని, ప్రతి నియోజకవర్గం, జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 300 వార్డుల్లో కమిటీలు పర్యటించి ఐదుగురు సభ్యులతో జాబితాను సిద్ధం చేసి పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకురానున్నట్లు వివరించింది. త్వరలోనే పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేలా నూతన కమిటీలను ప్రకటిస్తామని పేర్కొంది. జనసేన తీసుకున్న ఈ నిర్ణయంతో తెలంగాణలో కొత్త జోష్ వస్తుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. పవన్ నాయకత్వంలో తెలంగాణలో జనసేన పార్టీ మరింత చురుకుగా ముందుకు సాగుతుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. పార్టీ అధిష్ఠానం తీసుకున్న ఏ నిర్ణయానికైనా కట్టుబడి పనిచేస్తామని చెబుతున్నారు.

# సుప్రీంకోర్టులో హరీశ్ రావుకు భారీ ఊరట

తెలంగాణ బ్యూరో, జనవరి 05 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్ రావును విచారించేందుకు అనుమతించాలని తెలంగాణ ప్రభుత్వం ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం ఆ పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరు పక్షల వాదనలను విన్న కోర్టు, తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. అనంతరం తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ను కూడా కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. కోర్టు తాజా తీర్పుతో ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్ రావుకు భారీ ఊరట లభించినట్లైంది.

**హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీం కోర్టుకు**

కాగా, డిసెంబర్ 2024లో సిద్దిపేటకు చెందిన వ్యాపారి గంధగోని చక్రధర్ గౌడ్ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి హరీశ్ రావు ఆదేశాల మేరకు అప్పటి పోలీసు అధికారులు తన ఫోన్‌ను అక్రమంగా ట్యాప్ చేశారని, తనను మానసికంగా వేధించి భయభ్రాంతులకు గురిచేశారని పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో హరీశ్ రావుపై ఎఫ్ఐఆర్ నమోదైన విషయం తెలిసిందే. అయితే, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని ఆయన తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఆయన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు, కేసులో తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ 2025 మార్చి 20న ఆ కేసును కొట్టివేసింది. ఈ క్రమంలోనే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కేసు విచారణ కీలక దశలో ఉన్నందున, మాజీ మంత్రి హరీశ్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం సుప్రీంకోర్టును అభ్యర్థించగా సోమవారం ధర్మాసనం విచారణ చేపట్టి పిటిషన్‌ను కొట్టివేసింది.

# స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దు

**మొదటి పేజీ తరువాయి**



ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇద్దరు పిల్లలకు మించి సంతానం ఉంటే గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులుగా ప్రకటించే నిబంధనను తొలగిస్తూ ఈ సవరణను తీసుకొచ్చారు.

**ఆదివారం అసెంబ్లీలో బిల్లు ఆమోదం**

ఈ సవరణకు సంబంధించి గతంలో ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఆదివారం అసెంబ్లీ ఈ బిల్లును ఆమోదించగా సోమవారం శాసనమండలిలో మంత్రి సీతక్క బిల్లును ప్రవేశపెట్టారు. బిల్లుపై జరిగిన చర్చలో ఎమ్మెల్సీలు మహేశ్ కుమార్ గౌడ్, నెల్లికంటి సత్యం పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. చర్చ అనంతరం సభ్యులందరి సమ్మతితో శాసనమండలి ఈ సవరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సవరణతో గ్రామీణ స్థానిక ఎన్నికల్లో పోటీకి సంబంధించి ఉన్న అర్హత నిబంధనల్లో కీలక మార్పు చోటు చేసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

# చైనా మాంజాపై పోలీసుల ఉక్కుపాదం



హైదరాబాద్, జనవరి 05 (తీన్మార్ న్యూస్): చైనా మాంజా విక్రయాలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆయన సోమవారం ఎక్స్ వేదికగా హెచ్చరించారు. చైనా మాంజా ప్రాణాంతకంగా మారుతోందని, దీనివల్ల పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, పక్షులు, జంతువులు తీవ్రంగా గాయపడడమే కాకుండా ప్రాణ నష్టాలు కూడా సంభవిస్తున్నాయని సజ్జనార్ తెలిపారు. చైనా మాంజా అక్రమ తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలను అరికట్టేందుకు హైదరాబాద్ పోలీస్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. చైనా మాంజాను తయారు చేయడం లేదా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని, ఈ విషయంలో ఏమాత్రం సడలింపు ఉండదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. చైనా మాంజా వినియోగిస్తున్న వారిని ఎవరైనా గమనిస్తే వెంటనే వారిని ఆపి, దాని ప్రమాదాలపై అవగాహన కల్పించాలని ప్రజలకు కమిషనర్ సూచించారు. అలాగే చైనీస్ మాంజా విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. 9490616555 గల నంబర్‌కి ఫిర్యాదు చేయాలని సూచించారు. సమయానికి తీసుకునే చర్యలు ఓ ప్రాణాన్ని కాపాడగలవని ఆయన పేర్కొన్నారు. పతంగి పండుగను సురక్షితంగా, మానవీయంగా జరుపుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మండలిలో కవిత కన్నీటి పర్యంతం



మొదటి పేజీ తరువాయి

నిర్ణయం తీసుకున్నానని దయచేసి తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామాను ఆమోదించాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని మరోసారి కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు బీఆర్ఎస్‌లో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని అనేక ఆంక్షల మధ్య పని చేయాల్సి వచ్చిందని భావోద్వేగానికి గురయ్యారు. బీఆర్ఎస్‌లో ప్రశ్నిస్తున్న తనను అణగదొక్కారని తన రాజకీయ ప్రస్తానాన్ని వివరిస్తూ నిండు సభలోనే కన్నీరు పెట్టుకున్నారు. బీఆర్ఎస్ ఏ నాడు నాకు మద్దతుగా నిలవలేదన్నారు. బీఆర్ఎస్ వస్తే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని పని చేశానన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలకు బీఆర్ఎస్ గండి కొట్టిందని సంచలన ఆరోపణలు చేశారు.

**నన్ను కట్టడి చేశారు:**

2004 లో నేను అమెరికాలో ఉద్యోగాన్ని వదిలి నేను భారత్ కు వచ్చారు. 2006లో నేను ఉద్యమంలోకి వచ్చాను. 2013-14 లో తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పే కీలక ఘట్టాలు జరిగాయని తెలంగాణపై నిర్ణయం తీసుకున్నారని పిలిపిస్తే మేము కుటుంబ సమేతంగా 2013లో ఢిల్లీకి వెళ్లామన్నారు. కానీ అక్కడికి వెళ్లిన తర్వాత రెండు నెలలు అవుతున్నా కాంగ్రెస్ పెద్ద నాయకులు ఎవరు పలకరించిన పాపాన పోలేదు. అటువంటి సమయంలో సోనియాగాంధీకి ముఖ్య అనుచరుడిగా ఉన్న ఆస్కార్ ఫెర్నాండేజ్ తో నాకున్న పరిచయం కొద్ది అతడికి కేసీఆర్ కు ప్రత్యేక సమావేశం పెట్టించానన్నారు. ఆ తర్వాత సోనియా గాంధీ ఇన్వాల్వ్ కావడంతో తెలంగాణ సాధన ముందుకు సాగిందన్నారు. ఆ తర్వాత తెలంగాణ ఏర్పడి బీఆర్ఎస్ కాంగ్రెస్‌లో విలీనంపై చర్చ జరిగినా విలీనం కాలేదన్నారు. దాంతో ఇక్కడ బీఆర్ఎస్ ఇండిపెండెంట్‌గా పోటీ చేసింది. నేను రాజకీయాల్లోకి వస్తానని మొదట్లో వస్తానని అనుకోలేదు. నేను ఇంటర్నేషనల్ స్థాయిలో ఎన్జీవో నడపాలని అనుకున్నాను. కానీ 2013-14లో నేను ఎంపీగా నిజామాబాద్ లో పోటి చేస్తే అక్కడ ఉండే మన ఎమ్మెల్యేలు అందరూ గెలిచే ఆస్కారం ఉంటుందని తనకు పార్టీ నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. నేను ఎప్పుడు టైట్ అడుక్కోలేదని పార్టీనే పిలిచి టైట్ ఇచ్చిందన్నారు. ఈ నిర్ణయాన్ని నిజామాబాద్ ప్రజలు గౌరవించి 9 స్థానాలకు 9లో బీఆర్ఎస్‌ను గెలిపించారు. దాంతో బీఆర్ఎస్ ఇండిపెండెంట్ గా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. నేను లోక్ సభలో అనేక అంశాలపై పోరాడి సాధించాం. నాకు ఏ పాత్ర ఇచ్చినా తెలంగాణ ప్రజలకు ఉపయోగపడేలా పని చేశాను. కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో వచ్చిన తొలి బతుకమ్మ వేడుకల్లోనే నాపై ఆంక్షలు మొదలయ్యాయి. 8 ఏళ్లుగా నేను వ్యక్తిగతంగా చేస్తున్న పనులను పార్టీలో అడ్డుకునే ప్రయత్నాలు జరిగాయి. కానీ నేను ఎక్కడా తెలంగాణ బిడ్డలను, రాష్ట్ర ప్రజల కోసం వచ్చినా నవ్వుతోనే పని చేశాను. నా వద్దకు ఎప్పుడు పైరవీలు, కాంట్రాక్టర్లు రాలేదు. నేను ఎప్పుడు పేద ప్రజల మధ్యలో ఉండి పని చేశాను. బీడీ కార్మికులు, ఆశావర్కర్లు, అంగన్ వాడీ టీచర్లు, ఐకేపీ ఉద్యోగులు, జీహెచ్ఎంసీ కార్మికులు, టీచర్లు, మహిళలు, నిరుద్యోగులు, సింగరేణి కార్మికులు ఇలా ఎవరు వచ్చినా వారి కోసం నాతో అయినంత మేరకు పని చేశాను. ఇంత చేసినా పార్టీ మౌత్ పీసులుగా ఉన్న పార్టీ టీవీలు, పత్రికలు ఏనాడు మద్దతు ఇవ్వలేదు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు కాంట్రాక్టు ఉద్యోగ వ్యవస్థ గురించి మాట్లాడుకున్నాం. కానీ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దాటినా కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసుకోలేకపోగా ఔట్ సోర్సింగ్ వ్యవస్థను పెంచిపోశించారన్నారు.

**ప్రశ్నిస్తే నాపై కక్ష కట్టారు:**

బీఆర్ఎస్ అంతర్గత వేదికలపై ప్రశ్నిస్తే నాపై కక్ష కట్టారు. ప్రశ్నించినందుకే కేసీఆర్ చుట్టూ ఉన్న కొందరు వ్యక్తులు కక్ష కట్టి నన్ను పార్టీ నుంచి బయటకు పంపించారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం నుంచే రాష్ట్ర స్థాయి నిర్ణయాల్లో ఎక్కడ కూడా నా పాత్ర లేకుండా కట్టుబాటు చేశారని ఆరోపించారు. ధర్నా చౌక్ ఎత్తివేయడంపై ఎన్నోసార్లు అంతర్గతంగా నిరసన చెప్పాను. రైతుల అక్రమ అరెస్టులపై మాట్లాను. పార్టీ, ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ఎప్పటికప్పుడు పార్టీ దృష్టికి తీసుకుపోయాను. అమరజ్యోతి నుంచి మొదలు పెడితే అంబేద్కర్ విగ్రహం, సెక్రటేరియట్ నిర్మాణం, కలెక్టర్ల నిర్మాణాల వరకు తీవ్ర అవినీతి జరిగిందనేది ముమ్మాటికి వాస్తవం అన్నారు. ఉద్యమకారుల పట్ల తీవ్ర నష్టం జరిగింది. వారికి వేరే రకంగా సహాయం చేయలేకపోతే సీఎం రిలీఫ్ ఫండ్ కింద సహాయం చేయాలని అడిగినా అదీ చేయలేదు. 1969 ఉద్యమకారులను గుర్తించలేకపోయారు. నీళ్లు, నిధులు నియామకాలు అన్ని విషయాల్లో గండిపెట్టుకుంటూ పోయారు. కొందరు ప్రజాప్రతినిధులు చేస్తున్న దురాగతాలను ఎప్పటికప్పుడు నేను అధిష్టానానికి చేరవేస్తే దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నేరెళ్ల ఘటన బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీ విషయంలో నిర్లక్ష్యం వల్ల తీవ్ర అన్యాయం జరిగింది.

**బీఆర్ఎస్ పేరు అంగీకరించలేదు:**

టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ మారుస్తామన్న నిర్ణయాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించాను. పేరు మార్పును, జాతీయ రాజకీయాల్లోకి వెళ్లడాన్ని తాను ఒప్పుకోలేదన్నారు. తెలంగాణలో ఏం పీకి కట్టలు కట్టామని జాతీయ రాజకీయాల్లోకి వెళ్తామని అన్నారు. తెలంగాణలో ఎన్నో పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టులపై 1లక్ష 89 వేల కోట్లు ఖర్చు పెట్టి కొత్తగా ఇచ్చిన ఆయకట్టు 14 లక్షల ఎకరాలు మాత్రమే. ఇంత ఖర్చు పెట్టి ఓ కాంట్రాక్టర్ లబ్దిపొందారు. బీజేపీ కూడా ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదు. కేసీఆర్ మీద కక్షతో నన్ను జైలుకు పెట్టారు. అయినా బీఆర్ఎస్ పార్టీ ఏనాడు నాకు అండగా నిలబడలేదు. అయినా ఒక్కదాన్నే మూడేళ్లు ఈడీ, సీబీఐతో పోరాడాను. పార్టీ భావజాలంతో సరిపోకపోతే ఆనాడే బయటకు పంపించాలి. కానీ అలా చేయకుండా పార్టీలోనే కొనసాగాలి కానీ పార్టీ మీకు అండగా నిలబడదనేలా వ్యవహరించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. ఘోష్ కమిటీ కేసీఆర్ కు నోటీసులు ఇస్తే బీఆర్ఎస్ ఆ పార్టీలో ఎవరు మాట్లాడరు. కానీ కేటీఆర్, హరీశ్ రావుపై కేసులు వస్తే అందరూ మాట్లాడారు.

**బీఆర్ఎస్ రాజ్యాంగం పెద్ద జోక్:**

హరీశ్ రావు ఆయన టీమ్ లో ఉన్న అవినీతి పరుల పేర్లు చెప్పాను. ఇప్పుడు కూడా చెప్తానన్నారు. ఈ పేర్లు చెప్పిన తెల్లారే నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ రాజ్యాంగం పెద్ద జోక్. జాతీయస్థాయిలో పని చేయాలనుకున్న బీఆర్ఎస్ కు 8 పేజీల రాజ్యాంగం ఉంది. కానీ దీనికి గత కమిటీ ఎప్పుడు వేశారో తెలియదు. నన్ను సస్పెండ్ చేసే ముందు డిసిప్లీనరీ కమిటీ రాత్రికి రాత్రి పుట్టుకు వచ్చింది. సస్పెన్స్ విషయంలో నాకు షోకాజ్ నోటీసులు కూడా ఇవ్వలేదు. ఒక పార్టీని నడిపే పద్ధతి ఇది కాదు. అవసరం అయితే పార్టీ చర్యలను నేను లీగల్‌గా చాలెంజ్ చేయవచ్చు. కానీ నేను చేయను అన్నారు. నైతికత లేని బీఆర్ఎస్ నుంచి దూరమవుతున్నందుకు ఇవాళ నేను చాలా సంతోషిస్తున్నాను. పార్టీలో నా విషయంలో జరిగిన పరిణామాన్ని కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మలుచుకుని ఇది ఆస్తుల పంచాయతీ అని ప్రచారం చేస్తోందని ఇది అవాస్తవం అన్నారు. లక్ష్మనరసింహా స్వామి మీద, నా ఇద్దరు పిల్లల మీద ప్రమాణం చేసి చెప్తున్నాను నాని ఆస్తుల పంచాయతీ కాదని ఆత్మగౌరవ పోరాటం అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తితో లేదని అందువల్ల నేను ఓ వ్యక్తిగా ఈ హౌస్ నుంచి బయటకు వెళ్తున్నానని కానీ భవిష్యత్తులో ఒక శక్తిగా ఈ చట్టసభల్లో అడుగుపెడతాని చెప్పారు. రాష్ట్రంలో ఒక రాజకీయ వ్యవస్థను ఏర్పాటు చేస్తానన్నారు.

# బస్సులో ప్రసాద్ ల్యాబ్స్‌కు సీఎం రేవంత్ రెడ్డి

**మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పూలే సినిమా వీక్షణ**

**సీఎం బస్సు వెంట కొనసాగిన పోలీసు కాన్వాయ్**



హైదరాబాద్, జనవరి 05 (తీన్మార్ న్యూస్): పూలే సినిమా చూసేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీలు ఆర్టీసీ బస్సులో బయలు దేరారు. ప్రసాద్ ల్యాబ్ లో సినిమాను ప్రదర్శించగా అసెంబ్లీ సమావేశం అనంతరం అందరూ కలిసి బస్సులో వెళ్లారు. దీంతో సీఎం ప్రయాణిస్తున్న బస్సులు పోలీసులు భారీ సెక్యూరిటీ కల్పించారు. ఇదిలా ఉంటే పూలే సినిమాను సావిత్రీబాయి పూలే జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కించారు. హిందీలో సినిమాను తెరకెక్కించగా 2025 ఎప్రిల్ 25న విడుదలైంది. ఈ చిత్రానికి అనంత్ మహదేవన్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, డ్యాన్సింగ్ శివ ఫిల్మ్స్ కింగ్స్ మెన్ ప్రొడక్షన్స్ ఫిల్మ్స్ బ్యానర్లపై సినిమాను నిర్మించారు. చిత్రంలో ప్రతీక్ గాంధీ, పత్రలేఖ పాల్ ప్రధాన పాత్రల్లో నటించారు. కుల నిర్మూలనకు పూలే చేసిన కృషి, మహిళల కోసం చేసిన పోరాటాలను సినిమాలో కళ్లకు కట్టినట్టు చూపించారు.

# క్రికెట్ మైదానంలో భారత్- బంగ్లా పోరు

**ఐపీఎల్ 2026 ప్రసారాలపై బంగ్లాదేశ్ ప్రభుత్వం నిషేధం**

**బీసీసీఐ నిర్ణయానికి కౌంటర్‌గా బంగ్లాదేశ్ ఆంక్షలు**

**భారత్ నుండి మ్యాచ్‌లను మార్చాలని బంగ్లా విజ్ఞప్తి**




న్యూ ఢిల్లీ, జనవరి 05 (తీన్మార్ న్యూస్): బంగ్లాదేశ్ ప్రభుత్వం ఐపీఎల్ 2026 ప్రసారాలపై తమ దేశంలో పూర్తి నిషేధం విధిస్తూ సోమవారం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు నుండి బంగ్లాదేశ్ స్టార్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను అర్ధాంతరంగా తొలగించడమే దీనికి ప్రధాన కారణం చూపింది. బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతున్న దారుణాలకు నిరసనగా ముస్తాఫిజుర్‌ను జట్టు నుండి తప్పించాలని బీసీసీఐ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. బీసీసీఐ తీసుకున్న ఈ కఠిన నిర్ణయానికి కౌంటర్‌గా బంగ్లాదేశ్ సమాచార శాఖ తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఐపీఎల్ మ్యాచ్‌లను, సంబంధిత కార్యక్రమాలను ప్రసారం చేయకూడదని ఆదేశించింది. మార్చి 26న ఐపీఎల్ ప్రారంభం కానుండగా, ఈ టిట్-ఫర్-టాట్ వ్యవహారం ఇరు దేశాల క్రికెట్ సంబంధాల్లో నిప్పు రాజేసింది. మరోవైపు ఈ వివాదం రాబోయే 2026 టీ20 ప్రపంచ కప్‌ను కూడా తాకింది. భారత్‌లో తమకు భద్రత లేదన్న సాకుతో, తమ మ్యాచ్‌లను ఇండియా నుండి వేరే వేదికలకు మార్చాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఐసీసీకి విజ్ఞప్తి చేయడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. దీనిపై స్పందించిన భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాత్మక ఘటనలు ముమ్మాటికీ తప్పేనని అంటూనే ‹భారత్ అందరినీ స్వాగతిస్తుంది. కానీ రావడం రాకపోవడం వారి ఇష్టం, నిర్ణయం ఐసీసీదే› అని తేల్చిచెప్పారు. మొత్తానికి రాజకీయ, సామాజిక ఉద్రిక్తతలు ఇప్పుడు క్రికెట్ మైదానాన్ని తాకడం క్రీడా ప్రపంచంలో కలకలం రేపుతోంది.

# 77వ గణతంత్ర వేడుకలకు ముస్తాబైన ఢిల్లీ

**రిపబ్లిక్ డే పరేడ్ టికెట్ల విక్రయం షురూ**

**ఆమంత్రణ్ పోర్టల్‌లో ఆన్‌లైన్ బుకింగ్ సౌకర్యం**

**రూ. 20 మరియు రూ. 100 కే పరేడ్ వీక్షణ**



న్యూ ఢిల్లీ, జనవరి 05 (తీన్మార్ న్యూస్): భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు రాజధాని ఢిల్లీ ముస్తాబవుతోంది. 2026 జనవరి 26న న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో నిర్వహించే రిపబ్లిక్ డే పరేడ్‌తో పాటు, బీటింగ్ రిట్రీట్ కార్యక్రమాలకు సంబంధించిన టికెట్ల విక్రయాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ టికెట్లు జనవరి 14 వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి ఆ రోజుకు కేటాయించిన కోటా ముగిసే వరకు అందుబాటులో ఉండనున్నాయి. జనవరి 26న ప్రధాన పరేడ్, జనవరి 28న బీటింగ్ రిట్రీట్ ఫుల్ డ్రెస్ రిహార్సల్, జనవరి 29న అధికారిక బీటింగ్ రిట్రీట్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. టికెట్ ధరల వివరాలు

సామాన్యులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం టికెట్ ధరలను నిర్ణయించింది. రిపబ్లిక్ డే పరేడ్ కోసం రూ. 100, రూ. 20 ధరల్లో టికెట్లు లభిస్తాయి. అలాగే జనవరి 28న జరిగే బీటింగ్ రిట్రీట్ రిహార్సల్ టికెట్ ధర రూ. 20 కాగా, జనవరి 29న జరిగే ప్రధాన కార్యక్రమానికి రూ. 100 గా నిర్ణయించారు. ఆసక్తి కలిగినవారు రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన అధికారిక ঃఆమంత్రణ్ঃ పోర్టల్ షషష.ఘుఝుత్‌తీఘుఅ.ఎశీఎ.స్త్రశీజ.ఱఅ ద్వారా డిజిటల్ పద్ధతిలో టికెట్లు బుక్ చేసుకోవచ్చు. బుకింగ్ సమయంలో ఉపయోగించిన ఆధార్, ఓటర్ ఐడీ లేదా పాన్ కార్డ్ వంటి గుర్తింపు కార్డును వేడుకకు వచ్చేటప్పుడు తప్పనిసరిగా వెంట తీసుకురావాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో వీలుపడని వారి కోసం న్యూఢిల్లీలోని ఆరు ప్రాంతాల్లో ఆఫ్‌లైన్ టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఇవి జనవరి 5 నుండి 14 వరకు ప్రతిరోజూ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు పని చేయనున్నాయి. సేనా భవన్, శాస్త్రి భవన్, జంతర్ మంతర్, పార్లమెంట్ హౌస్ రిసెప్షన్, రాజీవ్ చౌక్, కశ్మీరీ గేట్ మెట్రో స్టేషన్లలో ఈ కౌంటర్లు అందుబాటులో ఉన్నాయి.

# మేడారం మహా జాతరకు ముమ్మర ఏర్పాట్లు

**గవర్నర్, సీఎంకు అధికారిక ఆహ్వానం**



హైదరాబాద్, జనవరి 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన శ్రీ మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు రాష్ట్రం ముస్తాబవుతోంది. ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు జరిగే ఈ వేడుకలకు రావాల్సిందిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులకు అధికారిక ఆహ్వానాలు అందాయి.

**గవర్నర్‌కు మంత్రుల ఆహ్వానం**

రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ (సీతక్క), కొండా సురేఖ మరియు గిరిజన పూజారుల బృందం సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిశారు. జాతర విశిష్టతను వివరించి, అమ్మవార్ల దర్శనానికి విచ్చేయాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. గిరిజన సంప్రదాయం ప్రకారం ఆహ్వానం పలికిన పూజారుల విన్నపానికి గవర్నర్ సానుకూలంగా స్పందించారు.

**అసెంబ్లీలో మేడారం సందడి**

శాసనసభ వేదికగా మేడారం జాతర ఆహ్వాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లకు మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రముఖులకు కంకణాలు కట్టి, ঃబంగారంঃ (బెల్లం) అందజేసి ఆదివాసీ పద్ధతిలో జాతరకు ఆహ్వానించారు.

**రూ. 230 కోట్లతో శాశ్వత కట్టడాలు**

మేడారం జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం రూ. 230 కోట్లు వెచ్చించి మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తోంది.

రాతి కట్టడాలు: మరో వెయ్యి సంవత్సరాల పాటు నిలిచేలా ఆలయ ప్రాంగణాన్ని పూర్తిగా రాతి కట్టడాలతో పునరుద్ధరిస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటన: ఈ నెల 19న సమ్మక్కఉసారలమ్మల గద్దెలు, పునరుద్ధరించిన ఆలయ ప్రాంగణ పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. చారిత్రక ప్రతిబింబం: ఆదివాసీల త్యాగాలు, సంస్కృతి ఉట్టిపడేలా ఆలయ ద్వారాలు, ప్రహరీలను సుందరీకరించారు.



ఆదివాసీ సంస్కృతి, ఆధ్యాత్మికత సమ్మేళనంగా రూపుదిద్దుకున్న మేడారం లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉంది.

# జనవరి 9 నుంచి మహిళా ప్రీమియర్ లీగ్ ప్రారంభం



## టెన్నిస్ అసోసియేషన్ నుంచి వైదొలిగిన జకోవిచ్

సెర్బియన్ టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తాను ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్ నుంచి వైదొలుగుతున్నట్లు తాజాగా ప్రకటించాడు. అయితే ఈ అసోసియేషన్?ను నొవాక్ ఆరేళ్ల కిందట వాసెక్ పోస్పిసిల్?తో కలిసి స్థాపించాడు. టెన్నిస్ ప్లేయర్లక్కు_రీర్ పరంగా మద్దతుగా నిలుస్తూ, సహాయం చేయాలన్న ఉద్దేశంతో ఇది స్థాపించారు. అయితే ఇప్పుడు అసోషియేషన్‌లో పారదర్శకత లోపించిందని సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. అందుకే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపాడు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ షేర్ చేశాడు. ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్ల్ అసోసియేషన్? నుంచి పూర్తిగా తప్పుకోవాలని అనుకుంటున్నాను. చాలా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నా. టెన్నిస్ ప్లేయర్లకు మద్దతు, ఇండిపెండెంట్ వాయిస్ ఇచ్చేందుకు వాసెక్?తో కలిసి నేను ఈ ఆర్గనైజేషన్ స్థాపించినందుకు గర్విస్తున్నా. కానీ, అసోసియేషన్?లో పారదర్శకత లోపించింది. ప్రస్తుతం సంస్థ నడుస్తున్న విధానాలతో నేను ఇకపై ఏకీభవించలేనని అర్థమైపోయిందిః అని జకోవిచ్ పోస్ట్?లో రాసుకొచ్చాడు. అలాగే ఇకపై తన పూర్తి దృష్టంతా టెన్నిస్_రీర్?, కుటుంబంపైనే ఉంటుందని చెప్పుకొచ్చాడు. ఃఇకపై నా ఫోకస్ మొత్తం టెన్నిస్_రీర్?, నా కుటుంబం, నా విలువలను ప్రతిబింబించే క్రీడలకు నా వంతు సహకారం అందిస్తాను. ఇందులో కొనసాగుతున్న క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. కానీ ఈ అసోసియేషన్‌తో నా ప్రయాణం మాత్రం ఇక్కడితో ముగిసిందిః అని జకోవిచ్ పేర్కొన్నాడు. తన తోటి ఆటగాడు వాసెక్? పోస్పిసిల్?తో కలిసి జకోవిచ్ 2019లో ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్‌ను స్థాపించారు. ప్రొఫెషనల్ టెన్నిస్‌ను నిర్వహిస్తున్న తీరుపై ఆటగాళ్లలో అసంతృప్తి పెరగడంతో దీనికి స్థాపించారు. ఈ ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్ అనేది పురుష, మహిళా టెన్నిస్ ఆటగాళ్ల సంఘం. ఈ సంస్థ క్రీడా పాలక సంస్థలతో సంబంధం లేకుండా ఆటగాళ్లకు స్వేచ్ఛనివ్వడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో ఉమెన్స్ టెన్నిస్ అసోసియేషన్, ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్ , ఇంటర్నేషనల్ టెన్నిస్ ఇంటిగ్రిటీ ఏజెన్సీ ఉన్నాయి. ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్‌ను ప్రారంభానికి ముందు, ఆటగాళ్లు ప్లేయర్ కౌన్సిల్ ద్వారా ప్రాతినిధ్యం వహించేవారు. ఇది పర్యటన నిర్మాణంలో ఒక సలహా సంస్థగా ఉండేది. అయితే ఆటగాళ్లు తమ స్వరాన్ని, ఆందోళనలను వ్యక్తపరిచేందుకు ఒక బలమైన, స్వతంత్ర వేదిక అవసరమని జకోవిచ్ భావించాడు. దీంతో 2019లో వైదొలిగి ఈ అసోసియేషన్?కు ప్రారంభించాడు. తాజాగా ఇందులో నుంచి కూడా బయటకు వచ్చేశాడు.

### 5 జట్ల మధ్య జరగనున్న 22 మ్యాచ్‌లు
### ఆన్‌లైన్‌లో అమ్మకానికి అందుబాటులో టికెట్లు




మహిళా ప్రీమియర్ లీగ్ నాల్గో ఎడిషన్ జనవరి 9 నుంచి ఫిబ్రవరి 5 వరకు జరుగుతుంది. 5 జట్ల మధ్య మొత్తం 22 మ్యాచ్‌లు నవీ ముంబైలోని పాటిల్ స్టేడియం, వడోదరలోని బరోడా క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరుగుతాయి. మ్యాచ్ టిక్కెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి, ధర కేవలం 100 రూపాయల నుంచి ప్రారంభమవుతుంది. మహిళా ప్రీమియర్ లీగ్ 2026 షెడ్యూల్ నవంబర్ 29న విడుదలైంది. మొదటి మ్యాచ్ జనవరి 9న డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య నవీ ముంబైలో జరుగుతుంది. ఆ తర్వాత జనవరి 10న డబుల్ హెడర్ ఉంది. మొదటి మ్యాచ్ యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్ మధ్య, రెండో మ్యాచ్ ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరుగుతుంది. అన్ని మ్యాచ్‌ల టిక్కెట్లు 100 రూపాయల నుంచి ప్రారంభమవుతాయి. మహిళా ప్రీమియర్ లీగ్ అధికారిక వెబ్‌సైట్ లేదా డిస్ట్రిక్ట్ బై జోమాటో వెబ్‌సైట్ , యాప్‌లో టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు.వార్త రాసే సమయానికి, కేవలం 100 రూపాయల ధర గల టిక్కెట్లు మాత్రమే ఆన్‌లైన్‌లో అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి. ముందుగా మహిళా ప్రీమియర్ లీగ్ వెబ్‌సైట్ లేదా డిస్ట్రిక్ట్ బై జోమాటో వెబ్‌సైట్‌కి వెళ్లండి. మీకు టిక్కెట్ల విభాగం కనిపిస్తుంది, దానిపై క్లిక్ చేస్తే అన్ని మ్యాచ్‌ల జాబితా మీ ముందు వస్తుంది. ఫిబ్రవరి 1 వరకు డబుల్ రౌండ్ రాబిన్ మ్యాచ్‌లు జరుగుతాయి, అన్ని మ్యాచ్‌ల 100 రూపాయల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి. జనవరి 9న జరిగే ప్రారంభ మ్యాచ్‌కు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న టిక్కెట్లు అమ్ముడయ్యాయి. ఈ మ్యాచ్ టిక్కెట్లు మళ్లీ అందుబాటులోకి వస్తాయి. ఉదాహరణకు, మీరు జనవరి 10న జరిగే డబుల్ హెడర్ మొదటి మ్యాచ్ టిక్కెట్ బుక్ చేయాలనుకుంటే, మీరు ఆ మ్యాచ్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.

# భారత సైన్యం సరికొత్త విప్లవం

### రంగంలోకి లక్ష మంది డ్రోన్ వారియర్స్... శత్రువుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్న భైరవ్ ఫోర్స్






న్యూ ఢిల్లీ, జనవరి 05 (తీన్మార్ న్యూస్): మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అన్నీ మారిపోతున్నాయి. ఒకప్పుడు యుద్ధాలు అంటే కత్తులు, బల్లాలు, బాణాలు కానీ ఇప్పుడు దేశాల మధ్య యుద్ధమంటే మిస్సైల్స్, న్యూక్లియర్ బాంబ్స్, డ్రోన్లు. ఆధునిక వార్ టెక్నిక్స్ అనుగుణంగా ఇండియర్ ఆర్మీ కూడా తన రూపురేఖలను మార్చుకుంటోంది. శత్రువుల గుండెల్లో వణుకు పుట్టించేలా ఏకంగా లక్ష మంది డ్రోన్ ఆపరేటర్లతో కూడిన ఫోర్స్‌ను సిద్ధం చేసింది. దీనికి తోడు, అత్యంత శక్తిమంతమైన ఃభైరవ్ః అనే సరికొత్త స్పెషల్ ఫోర్స్ దళాన్ని రంగంలోకి దించింది.

**ఇండియన్ ఆర్మీలో భైరవ్ ఫోర్స్**

ప్రస్తుత యుద్ధాల్లో క్షపణులు, యుద్ధ విమానాల కంటే డ్రోన్ల పాత్రే అత్యంత కీలకంగా మారుతోంది. ఉక్రెయిన్-రష్యా యుద్ధమే ఇందుకు నిదర్శనం. ఈ నేపథ్యంలో భారత సైన్యం తన ఃఇన్‌ఫాంట్రీఃని టెక్నాలజీతో డెవలప్ చేసింది. ఇందులో భాగంగానే ఃభైరవ్ః బెటాలియన్లను ఏర్పాటు చేసింది.

**లక్ష మంది డ్రోన్ ఆపరేటర్లు**

భారత సైన్యం తన బలగాలలో దాదాపు లక్ష మంది సైనికులకు డ్రోన్లను ఆపరేట్ చేయడంలో స్పెషల్ ట్రైనింగ్ ఇచ్చింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఃడ్రోన్ ఆపరేటివ్ః వ్యవస్థగా అవతరించనుంది. ప్రతి సైనికుడు డ్రోన్లను ఎగరవేయడం, శత్రువుల స్థావరాలను గుర్తించడం, వాటిపై కచ్చితమైన దాడులు చేయడంలో ఎక్స్‌పర్టే. వీరు కేవలం నిఘా కోసమే కాకుండా, శత్రువుల ట్యాంకులు, బంకర్లను ధ్వంసం చేసే ఃకామికేజ్ః (ఆత్మాహుతి) డ్రోన్లను కూడా నడుపుతారు.

**భైరవ్ః ఫోర్స్ స్పెషాలిటీ**

భైరవ్ దళాన్ని నార్మల్ ఇన్‌ఫాంట్రీ ఫోర్స్, పారా స్పెషల్ ఫోర్సెస్‌కు మధ్య ఓ బ్రిడ్జ్‌లా రూపొందించారు. ఈ దళం కోసం ఎక్కువగా రాజస్థాన్‌కు చెందిన యువకులను ఎంపిక చేశారు. వీరికి ఎడారి పరిస్థితులు, అక్కడి భాష, భౌగోళిక పరిస్థితులపై పూర్తి అవగాహన ఉంటుంది. శత్రువుల సరిహద్దు దాటి లోపలికి చొచ్చుకుపోయి, అక్కడి కీలక స్థావరాలను డ్రోన్ల సాయంతో ధ్వంసం చేయడం వీరి మెయిన్ డ్యూటీ. ఇప్పటికే 15 భైరవ్ బెటాలియన్లు సిద్ధమయ్యాయి. త్వరలో వీటి సంఖ్యను 25కు పెంచనున్నారు. వీటిని పాకిస్థాన్, చైనా సరిహద్దుల్లోని కీలక ప్రాంతాల్లో మోహరించారు.

## ఇకపై వైట్‌వాష్‌లు ఉండవు.. టెస్టుల్లో సర్జికల్ స్ట్రైకులే..

భారత టెస్టు క్రికెట్‌లో గత కొంతకాలంగా ఎదురవుతున్న పరాజయాలకు అడ్డుకట్ట వేయాలని టీమిండియా టెస్ట్_ప్టెన్ శుభ్‌మన్ గిల్ నడుం బిగించారు. సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో 0-2తో వైట్‌వాష్‌కు గురైన తర్వాత, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకూడదని గిల్ ఒక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు. దీని కోసం ఆయన ఏకంగా బీసీసీఐ ముందు ఒక భారీ డిమాండ్ ఉంచారు. గిల్ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. గత 13 నెలల కాలంలో టీమిండియా సొంతగడ్డపై రెండుసార్లు టెస్ట్ సిరీస్‌లలో ఘోరంగా ఓడిపోయింది. ముఖ్యంగా సౌతాఫ్రికా చేతిలో ఎదురైన ఓటమి బీసీసీఐని ఆలోచనలో పడేసింది. ఈ నేపథ్యంలో సెలెక్టర్లు, టీమ్ లీడర్‌షిప్ గ్రూప్‌తో బోర్డు నిర్వహించిన సమీక్ష సమావేశంలో శుభ్‌మన్ గిల్ తన మనసులోని మాటను బయటపెట్టారు. కేవలం నాలుగు రోజుల ముందు ప్రాక్టీస్ చేసి మైదానంలోకి దిగడం వల్ల ఫలితాలు రావడం లేదని, అందుకే ఇకపై ప్రతి టెస్ట్ సిరీస్‌కు ముందు కనీసం 15 రోజుల ట్రైనింగ్ క్యాంప్ ఉండాలని గిల్ డిమాండ్ చేశారు. గతేడాది ఆసియా కప్ ముగిసిన కేవలం 4 రోజులకే టీమిండియా వెస్టిండీస్‌తో టెస్ట్ మ్యాచ్ ఆడాల్సి వచ్చింది. అలాగే దక్షణాఫ్రికాతో సిరీస్ ముందు కూడా గిల్, ఇతర టెస్ట్ స్పెషలిస్ట్ ఆటగాళ్లు ఆస్ట్రేలియా నుంచి వచ్చిన 4 రోజులకే మ్యాచ్‌లోకి దిగారు. ఇలాంటి బిజీ షెడ్యూల్ వల్ల ఆటగాళ్లకు రెడ్ బాల్ క్రికెట్‌కు అలవాటు పడే సమయం దొరకడం లేదని గిల్ వాదిస్తున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. గిల్ ప్లానింగ్ పట్ల బీసీసీఐ, సెలెక్టర్లు చాలా సంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. గిల్ విజన్, క్లారిటీ చూసి బోర్డు కూడా అతనికి మద్దతుగా నిలిచే అవకాశం ఉంది. భారత జట్టు బిజీ షెడ్యూల్ మధ్య 15 రోజుల క్యాంప్ నిర్వహించడం కత్తి మీద సామే. అయితే, దీని కోసం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఇప్పుడు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్)ను వాడుకోవాలని బోర్డు భావిస్తోంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పరిమిత ఓవర్ల సిరీస్‌లలో బిజీగా ఉంటే, ఈ రెడ్ బాల్ క్యాంప్ బాధ్యతలను వివిఎస్ లక్ష్మణ్ కు అప్పగించే ఆలోచనలో కూడా బోర్డు ఉంది. గిల్ డిమాండ్ గనుక అమలైతే, భారత టెస్ట్ జట్టు మరింత పటిష్టంగా తయారవుతుందని మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు.

## సౌతాఫ్రికాలో వైభవ్ సూర్యవంశీ రచ్చ



సౌతాఫ్రికా గడ్డపై భారత అండర్-19_ప్టెన్ వైభవ్ సూర్యవంశీ పరుగుల సునామీ సృష్టించాడు. కేవలం 14 ఏళ్ల వయసులోనే తన అద్భుత బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను తనవైపు తిప్పుకున్న ఈ కుర్రాడు, తాజాగా ప్రోటీస్ బౌలర్లను వణికించాడు. బెనోనీలో జరిగిన రెండో వన్డేలో కేవలం 24 బంతుల్లోనే 68 పరుగులు చేసి టీమిండియాకు భారీ ఆరంభాన్ని ఇచ్చాడు. సౌతాఫ్రికా నిర్దేశించిన 246 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు_ప్టెన్ వైభవ్ సూర్యవంశీ కళ్లు చెదిరే ఆరంభాన్ని ఇచ్చాడు. ఆరంభం నుంచే సిక్సర్లతో విరుచుకుపడ్డ వైభవ్, మైదానం నలుమూలలా బంతుల్ని తరలించాడు. ఈ క్రమంలో కేవలం 19 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని రిషబ్ పంత్ పేరిట ఉన్న భారత రికార్డును తిరగరాశాడు. మొత్తం 24 బంతుల్లో 10 సిక్సర్లు, ఒక ఫోర్‌తో 68 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. అంటే అతను చేసిన మొత్తం పరుగుల్లో 64 పరుగులు కేవలం బౌండరీల (10 సిక్సర్లు ం 1 ఫోర్) ద్వారానే రావడం విశేషం. అంతకుముందు బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా అండర్-19 జట్టును భారత బౌలర్లు కట్టడి చేశారు. జేసన్ రౌల్స్ (114) సెంచరీతో పోరాడినప్పటికీ, మిగిలిన బ్యాటర్లు విఫలమయ్యారు. భారత స్పిన్నర్ కిషన్ సింగ్ 8.3 ఓవర్లలో 46 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని దెబ్బతీశాడు. దీంతో సౌతాఫ్రికా 245 పరుగులకే ఆలౌట్ అయింది. ఆర్ఎస్ అంబరీష్ రెండు వికెట్లు తీయగా, దీపేష్, కనిష్క్, ఖిలన్ పటేల్ తలో వికెట్ పడగొట్టారు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటికే ఆస్ట్రేలియా అండర్-19 జట్టుపై అత్యంత వేగవంతమైన సెంచరీ చేసి రికార్డు నెలకొల్పాడు. ఇప్పుడు సౌతాఫ్రికాలోనూ అదే ఫామ్‌ను కొనసాగిస్తూ జూనియర్ క్రికెట్‌లో తిరుగులేని శక్తిగా ఎదుగుతున్నాడు. వైభవ్ ఇచ్చిన మెరుపు ఆరంభంతో భారత్ విజయం దిశగా దూసుకెళ్తోంది. కేవలం 11 ఓవర్లలోనే టీమిండియా 100 పరుగుల మార్కును దాటేసిందంటే వైభవ్ విధ్వంసం ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463